క్లుప్తంగా

బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి : గూడూరు



మాట్లాడుతున్న గూడూరు నారాయణరెడ్డి

బీబీనగర్ : గ్రామాల్లో బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గూడూరులో ప్రజా గోస– బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీకి ప్రజల్లో రోజురోజుకు ఆదరణ పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ, గోపాల్‌రెడ్డి, జంగారెడ్డి, శ్యామ్‌గౌడ్, తరుణ్‌రెడ్డి, శ్రీకాంత్, మల్లేశం, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

చౌటుప్పల్ : పట్టణంలోని విద్యానగర్‌కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు బుధవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. సరైన రోడ్లు, డ్రెయినేజీలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అందుకు ఆయన స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో కాలనీ అధ్యక్షుడు మండలోజు సుభాష్‌చారి, మాజీ అధ్యక్షుడు ఢిల్లీ శంకర్‌రెడ్డి, అయ్యాడపు ప్రతాప్‌రెడ్డి, ఏ.నాగభూషణ్‌చారి, రాజు, సంపూర్ణాచారి, నర్సింహారెడ్డి, రాజు, గోపాల్, తదితరులు ఉన్నారు.

గౌరవ వేతనం ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న బోడ భాగ్య

తుర్కపల్లి : పశుమిత్రలకు గౌరవ వేతనం ఇవ్వాలని పశుమిత్రల యూనియన్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి బోడ భాగ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో మండల పశుమిత్రుల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె హాజరై మాట్లాడారు. పశుమిత్రల కనీస వేతన సాధన కోసం ఫిబ్రవరి 22న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పశుమిత్రల మండల కమిటీ ఎన్నుకున్నారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్, గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కొండ లింగయ్య, సంఘం మండల నాయకులు మాధవి, అనురాధ, ఉమా, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

బునాదిగాని కాల్వ నుంచి నీటిని విడుదల చేయాలి



మాట్లాడుతున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

బీబీనగర్ : బునాదిగాని కాల్వ నుంచి రైతులకు సాగునీటిని విడుదల చేయాలని డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కోరారు. మండలంలోని ముగ్దుంపల్లి వద్ద బునాదిగాని కాల్వను ఆయన బుధవారం పరిశీలించి మాట్లాడారు. బునాదిగాని కాల్వను నమ్ముకొని వేల ఎకరాల్లో రైతులు పంటలను సాగు చేసుకున్నారని, కాని నీళ్లు రాక పొలాలు ఎండిపోతున్నాయని అన్నారు. అనంతరం రైతుల సమస్యను నీటిపారుదల శాఖ అధికారులకు ఫోన్ ద్వారా వివరించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, ఎంపీటీసీ రజిత అమరేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతోనే షార్ట్‌సర్క్యూట్

భువనగిరిటౌన్ : విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే పట్టణంలో షార్ట్ సర్క్యూట్‌లు జరుగుతున్నాయని మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్ ఆరోపించారు. బుధవారం పట్టణంలోని వంజరివాడలో ఈనెల 14న బండారు చంద్రశేఖర్ మణెమ్మ ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగింది. దీంతో బుధవారం కాంగ్రెస్ కౌన్సిలర్లు ఇంటిని సందర్శించి మాట్లాడారు. కాలిపోయిన సర్టిఫికెట్లు విద్యుత్ శాఖ అధికారులు తెప్పించి ఇవ్వాలని, అదేవిధంగా నష్టపరిహారం చెల్లించాలని కోరారు. పూర్తిస్థాయి నివేదికతో సోమవారం జరిగే ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామన్నారు. పట్టణంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యంలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని మరోసారి కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఈరపాక నర్సింహ, నాయకులు కాల్య కిశోర్, భాస్కర్, రాజు, నాగరాజు పాల్గొన్నారు.

సేవాలాల్ జీవితం ఆదర్శనీయం



రాజాపేట : సేవాలాల్ చిత్రపటంతో ర్యాలీ నిర్వహిస్తున్న గిరిజనులు

తుర్కపల్లి : సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం ఆదర్శనీయమని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం సేవాలాల్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో గిరిజన లంబాడీలతో కలిసి హోమం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల కేంద్రంలో సేవాలాల్ గుడి నిర్మాణానికి స్థలం కేటాయించినట్లు, నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడాల శ్రీనివాస్, ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్, జెడ్పీవైస్ చైర్మన్ బీకునాయక్, సంత్ సేవాలాల్ కమిటీ అధ్యక్షుడు హరినాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శంకర్‌నాయక్, చత్రునాయక్, రవినాయక్, శ్రీనివాస్ నాయక్, బీజేపీ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణగౌడ్, సర్పంచ్‌లు సురేశ్ నాయక్, మంగ్తనాయక్, బిచ్చు పాల్గొన్నారు.

గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట

బొమ్మలరామారం : గిరిజనులను అన్ని విధాల ఆదుకుంటూ వారి అభ్యున్నతి కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చీకటిమామిడి గ్రామంలో శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన శ్రీ సత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య, ఏసీపీ వెంకట్‌రెడ్డి, ఎస్‌ఐ వెంకన్న, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు మచ్చ శ్రీనివాస్‌గౌడ్, మర్రి కృష్ణారెడ్డి, వెంకటేష్‌గౌడ్, బాల్ నర్సింహ, చంద్రమౌళి, గిరిజనులు పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని టీపీసీసీ సభ్యుడు తంగళ్లపల్లి రవికుమార్ అన్నారు. పట్టణంలో సేవాలాల్ 284వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఖాజాఅజిమోద్దీన్, సలావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి, వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య, కౌన్సిలర్లు స్వామి, ప్రమోద్‌కుమార్, వెంకటేశం, వెంకట్‌నర్సింగ్, రమేష్, అధికారులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని లప్పానాయక్‌తండాలో బుధవారం బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ దీరావత్ బుజ్జి శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని పుట్టగూడెంలో శ్రీసద్గురు సేవాలాల్ జయంతిని సేవాలాల్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి పూజలు చేశారు. అనంతరం మండల కేంద్రంలో సేవాలాల్ చిత్రపటాన్ని ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీరాములునాయక్, భూక్యా మంచ, ఎస్ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంజీనాయక్ హౌహాన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



బొమ్మలరామారం : సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ మహేందర్‌రెడ్డి



భువనగిరిటౌన్ : సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

పేద ప్రజలకు అండగా బీఆర్‌ఎస్

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



వలిగొండ : చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

వలిగొండ : పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు బీఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన గోలుసుల సమ్మయ్య ఇటీవల మృతి చెందడంతో అతడు బీఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండడంతో పార్టీ నుంచి మంజూరైన బీమా రూ.2లక్షల చెక్కును ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి బుధవారం భువనగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని, పేద ప్రజల అభ్యున్నతికి పాటు పడుతుందన్నారు. కార్యక్రమంలో తుమ్మల వెంకట్‌రెడ్డి, లింగస్వామి, రవీందర్, శేఖర్‌రెడ్డి, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : కార్యకర్తలకు బీఆర్‌ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రాంలింగంపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త రామావత్ దావానాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో అతడికి బీఆర్‌ఎస్ నుంచి మంజూరైన రూ.2లక్షల బీమా చెక్కును హైదరాబాద్‌లో ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో మృతుడి తల్లి రామావత్ కమలమ్మకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, సర్పంచ్ రమావత్ రాములునాయక్, ఎంపీటీసీ యాదగిరి, ఉపసర్పంచ్ మండల నర్సింహ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే స్నేహభావం

తుర్కపల్లి : క్రీడలతోనే స్నేహభావం అలవడుతుందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ తలారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ బీకునాయక్, సింగిల్ విండో చైర్మన్ నర్సింహారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, గట్టు తేజస్వీనిఖిల్, సర్పంచ్‌లు పోగుల ఆంజనేయులు, సత్యనారాయణ, రాంమోహన్‌శర్మ, సురేశ్, ఎస్‌ఐ రాఘవేందర్‌గౌడ్, ఎంపీటీసీ కరుణాకర్, కోఆప్షన్ షరీఫ్, కరుణాకర్‌రెడ్డి, బద్దూనాయక్ పాల్గొన్నారు.

సమావేశాన్ని విజయవంతం చేయాలి

గుండాల : యాదగిరిగుట్టలో గురువారం నిర్వహించే బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ.ఖలీల్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదగిరిగుట్టలో నిర్మించిన వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో వేణుగోపాల్, శ్రీనివాస్, బాలకృష్ణ కొమురయ్య పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛ యాదాద్రి సాధ్యం

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

యాదగిరిగుట్ట : ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛ యాదాద్రి సాధ్యం అవుతుందని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. మన యాదాద్రి –మన బాధ్యతలో భాగంగా యాదగిరిగుట్టలో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛ యాదాద్రిలో భాగంగా స్వచ్ఛ్ సర్వేక్షన్‌లో మెరుగైన ర్యాంక్‌ను సాధించడానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. చెత్త రహిత పట్టణంగా యాదగిరిగుట్టను మార్చడానికి ముందుకు వచ్చిన బ్యాంక్ ఆఫ్ అమెరికా, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలో స్వచ్ఛత పార్క్‌ను ఏర్పాటు చేసేందుకు బ్యాంక్ ఆఫ్ అమెరికా రూ.80లక్షలు సీఎస్ఆర్ నిధుల కింద ఖర్చు చేస్తుండటం అభినందనీయమన్నారు. అనంతరం పట్టణంలో ప్రచారం చేసేందుకు సైకి, వాక్‌ బెలున్స్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్ గౌడ్, కమిషనర్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, మేనేజర్ నరేష్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు గౌలికార్ అరుణ, గుండ్లపల్లి వాణి, సీస విజయలక్ష్మి, మాలోతు సరోజ, మౌనిక, కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, సయ్యద్‌బాబా, పద్మ, బ్యాంక్ ఆఫ్ అమెరికా సంస్థ నుంచి రషీదా, యూనైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ నుంచి భూషణం, మురళి, వసీం, అన్నమయ్య, ఆర్పీలు, సిబ్బంది తదితరులున్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

రామన్నపేట : మండలంలోని వెల్లంకి ఉన్నత పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎ.సత్తిరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, ఎ.వెంకటేష్, బాలాజీ, పి.వెంకటేశ్వర్లు, యాదగిరి, సైదులు, మహేశ్వరి, నర్మద, శోభ, వసంత పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండలం కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



రామన్నపేట : విద్యార్థులతో ఉపాధ్యాయులు

విద్యార్థులకు అల్పాహారం అందజేత



భువనగిరి : విద్యార్థులకు అల్పాహారం అందజేస్తున్న ఎంపీపీ నిర్మల

భువనగిరి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామియాదవ్ అన్నారు. బుధవారం మండంలోని బస్వాపురం జెడ్పీ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రాబోయే పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడంతో పాటు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కస్తూరి మంజులశ్రీశైలం, పాఠశాల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల ఉన్నత పాఠశాలలో బుధవారం పదోతరగతి విద్యార్థులకు అల్పాహారాన్ని ఉపాధ్యాయులు అందజేశారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నందున ప్రతి విద్యార్థికి అల్పాహారం అందించడానికి రూ.15చొప్పున కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అగ్గిరాములు, స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ కురుమేటి యాదయ్య, ఉపాధ్యాయులు స్వప్న, కృష్ణ, నరేష్, ఉప్పలయ్య, రామానుజమ్మ, కృష్ణవేణి తదితరులున్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదోతరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన స్నాక్స్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ కోరె బీరప్ప, హెచ్ఎం అరవిందరాయిడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలి

రామన్నపేట : విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుంటూ ఉత్తమ ఫలితాలను సాధించాలని లక్ష్మాపురం సర్పంచ్ ఉప్పు ప్రకాష్ తెలిపారు. బుధవారం మండలంలోని లక్ష్మాపురం ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం సమకూర్చిన అల్పాహారాన్ని అందించే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్ఎం సల్వాది దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

‘కంటి వెలుగు’ను సద్వినియోగం చేసుకోవాలి



అడ్డగూడూరు : కంటివెలుగును ప్రారంభిస్తున్న ఎంపీపీ అంజయ్య, సర్పంచ్ జ్యోతి

మోత్కూరు : ప్రజలు కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి, పనకబండ సర్పంచ్ బత్తిని తిరుమలేష్ అన్నారు. బుధవారం మండలంలోని పనకబండ, మోత్కూరులోని ఇందిరానగర్ కాలనీలలో కంటి వెలుగు శిబిరాలను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బుషిపాక లక్ష్మీమారయ్య, ఎంపీడీఓ మనోహర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ కమిషనర్ సి.శ్రీకాంత్, వైద్యాధికారి హేమంత్‌కుమార్, డాక్టర్ నిరోష, కౌన్సిలర్ వనం స్వామి, జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ మెంబర్ దాసరి తిరుమలేష్, పి.నాగమ్మ, పైళ్ల రమేష్, ముత్యాలు, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఏఎన్ఎం నాగమణి, పాల్గొన్నారు.

అడ్డగూడూరు : కంటి వెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి ఎంపీపీ దర్శనాల అంజయ్య, సర్పంచ్ శీలం జ్యోతి అన్నారు. బుధవారం మండలంలోని ధర్మారంలో రెండో విడుత కంటివెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ, సర్పంచ్ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఉపేంద్ర, ఎంపీడీఓ చంద్రమౌళి, మండల వైద్యాధికారి ప్రవీణ్, వైద్యసిబ్బంది, ఆశవర్కర్లు తదితరులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దోతిగూడెంలో బుధవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ పగిళ్ల స్వప్నరాంరెడ్డి, ఎంపీటీసీ రావుల శ్రీదేవిశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి యాదగిరి, డాక్టర్ కపిల, వైద్యసిబ్బంది, పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

స్థలదాతలకు సన్మానం

వలిగొండ : మండలంలోని అక్కంపల్లిలో నూతనంగా మంజూరైన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి స్థలం దానం చేసిన దాత మండడి ఎల్లారెడ్డి, శేఖర్‌రెడ్డిని స్థానిక సర్పంచ్ గుడిసె రాజేశ్వరినరసింహ బుధవారం ఘనంగా సన్మానించారు.

ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడిగా వసీమ్

చౌటుప్పల్ : పట్టణ కేంద్రానికి చెందిన ఎండీ.వసీమ్ ఐఎన్‌టీయూసీ మున్సిపల్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సామకూర రాజయ్య బుధవారం నియామక ఉత్తర్వులు అందజేశారు.

దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్ఠాపన

భువనగిరి : మండలంలోని నాగిరెడ్డిపల్లి పరిధిలో గల రమణేశ్వరంలో మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం శివ లింగాలతో పాటు దేవతామూర్తులలో వేంకటేశ్వర స్వామి, అంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని సిద్దగురు శ్రీ రమణానంద మహర్షి నిర్వహించారు.

పట్టణంలోని శ్రీరామ్‌నగర్‌లోని గోవింద క్షేత్రంలో శ్రీ సీతారామచంద్ర శ్రీ భూవరాహ సహిత శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి నూతన ఆలయంలో ప్రతిష్ఠాపన మహోత్సవాలు కొనసాగుతున్నాయి.

విద్యార్థులకు వైద్యపరీక్షలు

చౌటుప్పల్ : మండల పరిధిలోని చిన్నకొండూర్ ప్రాథమిక, జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైద్యుడు శశిధర్, హెచ్ఎంలు నగేష్, అంజయ్య, దివీస్ ప్రతినిధులు సాయికృష్ణ, వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

భువనగిరి : మండలంలోని వడాయిగూడెం గ్రామ పరిధిలో గల ప్రెసిడెన్సీ పాఠశాలకు చెందిన విద్యార్థులు బుధవారం సోచ్ అంధుల ఎన్జీఓకు రూ.22వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మహిపాల్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ మధుసూదన్‌రెడ్డి, ఆడ్మిన్ ఇన్‌చార్జ్ సరిత, నవీన్, చిరంజీవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫుట్‌ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని వినతి

బీబీనగర్ : మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని బుధవారం బ్రిడ్జి ఏర్పాటుకు బీబీనగర్ హైవేపై సర్వే చేసిన నేషనల్ హైవే అధికారులు శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్లను వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు అతహర్ కలిసి విన్నవించారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో టీయూఎఫ్ఐడీసీ నిధుల కింద మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, కౌన్సిలర్ పురుగుల వెంకన్న పాల్గొన్నారు.

17న ఆయిల్‌పామ్ మొక్కల పంపిణీ

మోత్కూరు /ఆత్మకూరు(ఎం) : మోత్కూరు మండలంలోని పాలడుగు ఆయిల్ పామ్ నర్సరీలో ఈనెల 17న ఆయిల్‌పామ్ మొక్కలు పంపిణీ చేయనున్నట్లు ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

వేద పాఠశాల విద్యార్థులకు వస్త్రాల అందజేత

యాదగిరిగుట్ట : యాదాద్రి దేవస్థానం వేద పాఠశాలలోని 60మంది విద్యార్థులకు భువనగిరి పట్టణంలోని చావా ఫౌండేషన్, ఆర్కే ఆస్పత్రి ఆధ్వర్యంలో బుధవారం వస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్కే ఆస్పత్రి అధినేత డాక్టర్ చావా రాజ్‌కుమార్, డాక్టర్ చావా అశ్లేష, చావ ఆకృతి, తారక్‌నంద, వేద పాఠశాల నిర్వాహకులు ఉన్నారు.

వ్యాయామంతో ఆరోగ్యం పదిలం

రామన్నపేట : నిత్యం వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోవచ్చని ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కక్కిరేణి గ్రామంలో ఎన్‌సీడీ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి అశ్వినికుమార్, డాక్టర్ అశోక్‌కుమార్, గోపాల్, ఏఎన్‌ఎం పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలను కూల్చివేయాలి

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీలో అనుమతి లేకుండా నిర్మించిన అక్రమ కట్టడాలను, అక్రమ లేవుట్‌లను గుర్తించి కూల్చివేయాలని మున్సిపల్ మాజీ చైర్మన్ కొల్పుల కమలాకర్ మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డికి బుధవారం వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని పెద్ద చెరువు అలుగు పక్కన అక్రమ లేవుట్ చేసి ప్లాట్లు విక్రయిస్తున్నారని, దీంతో పాటు చాలా చోట్ల అనుమతి లేని భవనాలు నిర్మాణాలు జరుగుతున్నాయని వినతితో పేర్కొన్నారు.

నేటితరానికి ధర్మభిక్షం జీవితం స్ఫూర్తిదాయకం



చౌటుప్పల్‌లో నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు



ఆత్మకూరు(ఎం) : ధర్మభిక్షం విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

యాదగిరిగుట్ట : ధర్మభిక్షం నేటితరం యువతకు, రాజకీయ నాయకులకు, ప్రజాప్రతినిధులకు స్ఫూర్తిదాయకమని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ అన్నారు. బుధవారం పట్టణంలో ధర్మభిక్షం 101వజయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, గీత పనివారల సంఘం మండల అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, నాయకులు పేరబోయిన బంగారి, నర్సయ్య, పెద్దలింగం, ఆంజనేయులు, అయిలయ్య, నరేష్, తదితరులున్నారు.

భువనగిరిటౌన్ : పట్టణంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ధర్మభిక్షం జయంతిని బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట రమేష్, నాయకులు రమేష్, అభిలాష్, మల్లేశం, పెంటయ్య పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : జీవితాంతం ప్రజల కోసం పనిచేసిన మహోన్నతమైన వ్యక్తి మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం అని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొలగాని జయరాములు, ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బీసు చందర్‌గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ధర్మభిక్షం జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు పంజాల నర్సయ్య, మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథగౌడ్, నాయకులు రంగ సత్యనారాయణ, హన్మంతుగౌడ్, జహంగీర్‌గౌడ్, అంజయ్య, రాములు, మల్లేశంగౌడ్, లింగం పాల్గొన్నారు.

వలిగొండ : మండలం కేంద్రంలో గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ సాయుధ పోరాటయోధుడు బొమ్మగాని ధర్మభిక్షం జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో మద్దెల రాజయ్య, పల్సం స్వామి, పబ్బతి మల్లేశం, ధనుంజయ్య, మారయ్య, శంకరయ్య, యాదయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ : దివంగత మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం జయంతిని బుధవారం పట్టణంలో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక తంగడపల్లి చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాగీరు కృష్ణయ్య, బత్తుల లక్ష్మయ్య, పంజాల నర్సయ్య, మారగోని అశోక్, బత్తుల శ్రీశైలం, బొంగు జంగయ్య, మునుకుంట్ల ఎల్లయ్య, మల్లేష్, అంజయ్య, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలో మాజీ ఎంపీ ధర్మభిక్షం జయంతిని గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో పందుల యాదగిరి, వెంకటేశం, యాదయ్య, సత్తయ్య, గాలయ్య, శ్రీరాములు, కార్తీక్, చంద్రయ్య, వెంకటేశం తదితరులున్నారు.

బొమ్మలరామారం : తెలంగాణ సాయుధ పోరాటయోధుడు బొమ్మగాని ధర్మభిక్షం జయంతిని మండల కేంద్రంలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో కుర్మిండ్ల ఈశ్వర్‌గౌడ్, పోలగాని వెంకటేష్ గౌడ్, సుర్వీ వెంకటేష్ గౌడ్, రాంపల్లి మహేష్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్, నవీన్‌గౌడ్, పాల్గొన్నారు.

రాజాపేట : తెలంగాణ సాయుధ పోరాటయోధుడు బొమ్మగాని ధర్మభిక్షం జయంతిని బుధవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలమణి యాదగిరిగౌడ్, నాయకులు ఊట్కూరి అశోక్‌గౌడ్, నెమిల మహేందర్‌గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, సత్యనారాయణగౌడ్, బాలరాజుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : ధర్మభిక్షం ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ, గీత పని వారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్‌గౌడ్ కోరారు. ధర్మభిక్షం 101వ జయంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బాలగోని మల్లయ్య, గంగాపురం వెంకటయ్య, ఊట్కూరి భగవంతం, శివరాత్రి సమ్మయ్య, బత్తుల సత్యం, భూపతి నర్సింహ, బోయపల్లి రామలింగయ్య, నర్సింహ, కృష్ణ, సత్తయ్య, యాదగిరి పాల్గొన్నారు.

మోత్కూరు : కల్లు గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పనిచేసిన గొప్ప వ్యక్తి బొమ్మగాని ధర్మ భిక్షం అని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ కొనియాడారు. బుధవారం మండల కేంద్రంలో ధర్మభిక్షం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నిమ్మల శ్రీనివాస్, ఎడ్ల సైదులు, గిరి, భాస్కర్, పక్కీరు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం మాజీ ఎంపీ ధర్మభిక్షం జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా కార్యదర్శి కొయ్యడ నర్సింహ, మండల అధ్యక్షుడు గునిగంటి మల్లేష్, యాదయ్య, దుర్గాదాసు, లింగం, రమేశ్ పాల్గొన్నారు.

మోటకొండూర్ : మండల కేంద్రంలో ధర్మభిక్షం 101వ జయంతిని కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు బొగిడె భిక్షపతిగౌడ్, పాండురంగయ్యగౌడ్, సత్యనారాయణ, మల్లేష్ ఉన్నారు.



యాదగిరిగుట్ట : ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు



రామన్నపేటలో నివాళులర్పిస్తున్న గీత పనివారల సంఘం నాయకులు



భువనగిరిటౌన్ : నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు